# పుట్ట మధుతోనే మంథని అభివృద్ధి



మంథని : మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న పుట్ట శైలజ

- ముున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ
- గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

మంథని, నవంబర్ 15: గతంలో ఎమ్మెల్యేగా, ప్రస్తుతం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మంథని అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ బుధవారం పట్టణంలోని రెండో వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. రెండో వార్డు పరిధిలోని హనుమాన్ నగర్, ఎరుకలగూడెం, ముత్యాలవాడ, బస్టాండ్ ఏరియా, పోలిస్‌స్టేషన్ ఏరియాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఎమ్మెల్యేగా గెలిస్తే పుట్ట మధు ఏం చేస్తారో చెప్పారు. పుట్ట శైలజ ప్రచారానికి వార్డులోని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలిపారు. అనంతరం పుట్ట శైలజ మాట్లాడుతూ మంథని నియోజకవర్గాన్ని కాంగ్రెస్ ఎన్నో ఏళ్లు పాలించినా జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. . నియోజకవర్గానికి కేంద్రంగా మంథని పట్టణం సైతం అభివృద్ధిలో ముందుకు సాగలేదన్నారు. 2014లో పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత మంథని నియోజకవర్గాన్ని ఎవరు ఊహించిన విధంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. పుట్ట మధూకర్‌తో మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించే పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే వార్డులోని పోచమ్మ దేవాలయంలో శైలజ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, వీకే. రవి, కుర్ర లింగయ్య, ఎస్‌కే యాకుబ్, పుట్ట పద్మ, నక్క నాగేంద్ర శంకర్, యాకుబ్, గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే రమేశ్, ఎంఎస్.రెడ్డి, బత్తుల సత్య నారా యణ, పుప్పాల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి..**

మంథని రూరల్, నవంబర్ 15: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ కోరారు. మండలంలోని గాజులపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. పుట్ట మధూకర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బడికెల కిష్టయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొమ్మటి రమేశ్, నాయకులు నాగరాజు, చిరంజీవి, లక్ష్మీమల్లు, నారాయణరెడ్డి, బర్ల సుధాకర్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ తోనే భావితరాలకు భవిష్యత్**

ముత్తారం, నవంబర్ 15: బీఆర్ఎస్ తోనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీతంపేటలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మైదంబండలో జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, ఏపీసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, లక్కారంలో ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి, ఖమ్మంపల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**బీఆర్ఎస్‌లో 200 మంది చేరిక**

మల్హర్, నవంబర్ 15 : మండలంలోని పెద్ద తూండ్ల, మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల నుంచి 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంథని ఆభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాబోయే ఎమ్మెల్యే పుట్ట మధు తాడిచర్ల, మల్లారం, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, శాత్రాజ్‌పల్లి గ్రామాల్లో చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. పెద్దతూండ్ల కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బియ్యాని రాజమౌలి, నాయకులు జక్కుల మహేశ్, ఎస్టీ సెల్ నాయకులు పొలం శ్రీనివాస్, బియ్యాని సాయి, పొలం చిన్నయ్య, చంద్రయ్య, బొడ్డు లక్ష్మయ్య, మందారపు మహేశ్, పెరుమాండ్ల సరోజన, వాల కిషన్ రావు, ముడుతుల రాకేష్, గాదె రాజు, మందపల్లి రాజు, కస్తూరి రామయ్య, ఎర్రయ్య, మందారపు పోచయ్యతో పాటు పెద్దతూండ్ల గ్రామం నుంచి 50 మంది చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో కుంభం రాఘవరెడ్డి, గోనె శ్రీనివాసరావు, అయూబ్ ఖాన్, రామారావు, శీలం లక్ష్మయ్య, చంద్రకళ, ప్రకాష్‌రావు, రాజేశ్వరావు, సమ్మయ్య, రాజేశ్వరావు, హరీశ్, కోట రవి, మెతుకు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మంథని రూరల్ : నినాదాలు చేస్తున్న నాయకులు, మహిళలు



మల్హర్ : పార్టీలో చేరిన వారితో పుట్ట మధు



ముత్తారం: కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు



ముత్తారం: పార్టీలో చేరుతున్న వారి కండువా కప్పి ఆహ్వానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి

## బీఆర్ఎస్‌లోకి చేరికలు

ముత్తారం, నవంబర్15 : మైదంబండలో వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు ముత్తారం పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. మంథనిలో పుట్ట మధుకర్ గెలుపుకోసం తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. చేరినవారిలో పందుల మల్లయ్య, ఎర్రం రాము, నిమ్మల కుమార్, రేకుంట్ల శ్రీధర్, పందుల శ్రావణ్, ఎర్రం శివ కుమార్‌తో పాటు 20 మంది ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రం శారదసదానందం, ఎంపీటీసీ బియ్యాని శ్యామల సదానందం, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బియ్యాని రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి బియ్యాని వినయ్ కుమార్ అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పుట్ట మధు ప్రచారం

కమాన్‌పూర్, నవంబర్ 15 : మంథని అసెంబీల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ప్రచార నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్‌పూర్ మండలం నాగారంలో మధ్యాహ్నం నుంచి ప్రచారం ప్రారంభమవుతుందని వివరించారు. నాగారం గ్రామంతో పాటు రొంపికుంట, పేరపల్లి, గొల్లపల్లి, పెంచికల్‌పేట, సిద్దిపల్లె, జూలపల్లి, గుండారం గ్రామాల్లో పుట్ట మధు ప్రచారం చేస్తారని వివరించారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బొట్టు పెట్టి.. చాయ్ చేసి..

**మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ రెండు రోజులుగా ఎన్నికల ప్రచారం చేస్తునారు. ఆయా వార్డుల్లోని మహిళ లకు బొట్టు పెడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తున్నారు. రెండో రోజు పోలీ స్‌స్టేషన్ రోడ్డు వెంట ఉన్న ఓ టీ స్టాల్ వద్ద పుట్ట శైలజ స్వయంగా చాయ్ తయారు చేసి కార్యకర్త లు, ప్రజలకు అందజేశారు.**

**- మంథని**



# మంథని అసెంబ్లీ బరిలో 21 మంది

మంథని, నవంబర్ 15: మంథని అసెంబ్లీ బరిలో నుంచి 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నామినేషన్ల తిరస్కరణ అనంతరం మొత్తం 24 మంది అభ్యర్థులున్నారు. ఉప సంహరణకు బుధవారం చివరి రోజు కావడంతో కేవలం ముగ్గురు అభ్యర్థులు మాత్ర మే తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. స్వతంత్ర్య అభ్యర్థులు నాగినేని జగదీశ్వర్‌రావు, ఐయిలి సతీశ్, యుగ తులసీ పార్టీ అభ్యర్థి మాచిడి సుజిత్‌గౌడ్ నామినేషన్లను విత్‌డ్రా చేసుకోగా 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని మంథని అసెంబీల ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమానాయక్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంథని అసెంబ్లీ స్థానం నుంచి ఏకంగా 21 మంది అభ్యర్థులు బరిలో ఉండడం ఇదే మొదటి సారి. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 10 మంది లోపే అభ్యర్థులు బరిలో ఉండేవారు. కానీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం తొలి సారి 21 మంది పోటీలో ఉండడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**రెండు ఈవీఎం మిషన్లలో అభ్యర్థులు గుర్తులు**

మంథని నియోజకవర్గంలోని అసెంబ్లీ రెండు ఈవీఎంలలో అభ్యర్థుల గుర్తులను కేటాయించి అధికారులు పోలింగ్ నిర్వహించనున్నారు. ఒక్క ఈవీఎంలో కేవలం 15 గుర్తులతో పాటు నోటా గుర్తు మాత్రమే ఉంటుంది. 21 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో రెండు ఈవీఎంలలో అభ్యర్థులకు గుర్తులు కేటాయించనున్నారు. ఇందులో కోసం ఒక్కో ఈవీఎంలో మిషన్‌లో 16 గుర్తులు, మరో ఈవీఎం మిషన్‌లో ఐదు గురు అభ్యర్థుల గుర్తుతో పాటు ఒక్క నోటా గుర్తును ఏర్పాటు చేసి ఎన్నికల కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించనున్నారు.

**బరిలో ఉన్న అభ్యర్థులు వీరే..**

పుట్ట మధూకర్ (బీఆర్ఎస్), దుద్దిళ్ల శ్రీధర్ బాబు (కాంగ్రెస్), చంద్రుపట్ల సునీల్‌కుమార్ (బీజేపీ) చల్లా నారాయణ(బీజేపీ), చిట్యాల శ్రీనివాస్ (డీఎస్పీ), అజిత్ కుమార్ సాగి (ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్), ఆర్ల నాగరాజు (ఆలియన్స్ ఆఫ్ డెమోక్రోటిక్ రిఫ్మాస్ పార్టీ), కొండ మహేందర్ (ఆబాద్ పార్టీ), దుర్గం నాగేశ్వర్ రావు (ప్రజారాజ్య సమితి), ఇరుగురాళ్ల సంతోష్ (తెలంగాణ లేబర్ పార్టీ), నూనె సంజీవ్ (భారతీయ స్వదేశీ కాంగ్రెస్), స్వతంత్ర్య అభ్యర్థులుగా అరికిల్ల రామకృష్ణ, పోతుల అన్వేశ్, చల్లా లక్ష్మణ్, నూనె రాజేశం, పోతుల రాజేశ్‌కన్నా, గట్టు కృష్ణరావు, మాడెం వెంకటేష్, గోరిగె కిరణ్‌కుమార్, రానవేన లక్ష్మణ్, బుట్టి దామోదర్ మంథని అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నారు.